సాక్షి
ఏలూరు

శుక్రవారం ׀ 24 ׀ ఫిబ్రవరి ׀ 2023



వెండి కిరీటం సమర్పణ

పాలకొల్లు సెంట్రల్: పాలకొల్లు క్షీరారామ లింగేశ్వరస్వామికి బోనగిరి వెంకట శివరామప్రసాద్ కుటుంబసభ్యులు (పాలకొల్లు) 1.150 కిలోల వెండి కిరీటాన్ని సమర్పించారు.



ఉద్యాన వర్సిటీలో హిందీ క్లబ్

తాడేపల్లిగూడెం: వెంకట్రామన్నగూడెంలోని ఉద్యాన వర్సిటీలో హిందీ క్లబ్‌ను గురువారం వీసీ టి.జానకీరామ్ ప్రారంభించారు. హిందీ ఆవశ్యకతను వివరించారు.



వాహన తనిఖీలు

ఆకివీడు: ఆకివీడులో సహాయ రవాణా అధికారి ఎస్.సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. లైసెన్సులు లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

న్యూస్‌రీల్

మర్యాదపూర్వక భేటీ



సీఎం జగన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

సాక్షి, తాడేపల్లి: గుంటూరు జిల్లా తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

ట్రిపుల్‌ఐటీ విద్యార్థినుల ప్రతిభ



విద్యార్థినులను అభినందిస్తున్న దృశ్యం

నూజివీడు: ఉత్తరప్రదేశ్‌లోని ఐఏసీ ఇన్నోవిజ్ ఆర్ట్స్‌అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్ నిర్వహించిన అంతర్జాతీయ ఆర్ట్ కాంటెస్ట్ ఈవెంట్‌లో నూజివీడు క్యాంపస్‌లో చదువుతున్న శ్రీకాకుళం ట్రిపుల్‌ఐటీ విద్యార్థినులు ద్వితీయ స్థానంలో నిలిచినట్లు డైరెక్టర్ ఆచార్య జీవీఆర్ శ్రీనివాసరావు గురువారం తెలిపారు. డ్రాయింగ్, పెయింటింగ్‌లో ప్రతిభ కనబర్చారన్నారు. వీరిని డైరెక్టర్‌తో పాటు ఏఓ ప్రదీప్, డీన్ అకడమిక్స్ లక్ష్మణరావు అభినందించారు.

27 నుంచి జాతీయ సదస్సు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఆగిరిపల్లి: మండలంలోని పోతవరప్పాడులోని ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాలలో ఈనెల 27,28 తేదీల్లో జాతీయసదస్సు సన్‌రైజ్–2023ను నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ ఆర్.వెంకట్రావు తెలిపారు. జాతీయ సదస్సు పోస్టర్‌ను కళాశాలలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకతను పెంపొందించేందుకు జాతీయ సదస్సులు దోహదపడతాయన్నారు. సదస్సులో పాల్గొనే విద్యార్థులు 27న కళాశాల ఆవరణలో స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. 28న విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. కళాశాల డైరెక్టర్ జి.రోశయ్య, ప్రిన్సిపాల్ సి.నాగభాస్కర్, ప్లేస్‌మెంట్ అధికారి సురేంద్రబాబు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ కేసు విచారణ ప్రారంభం



ఏలూరు వచ్చిన న్యాయవాదులు, అసోసియేషన్ నాయకులు

ఏలూరు (టూటౌన్): అగ్రిగోల్డ్ కేసు విచారణ ఏలూరులోని ప్రత్యేక న్యాయస్థానంలో గురువారం ప్రారంభమైనట్టు అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి బీవీ చంద్రశేఖరరావు తెలిపారు. ఈ కేసులో తొలిసారిగా బాధితుల తరపున కోర్టులో చర్చ జరగడం శుభపరిణామంగా భావిస్తున్నట్లు చెప్పారు. కర్ణాటక అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు, సీపీఐ నాయకులు, న్యాయవాది కె.నాగభూషణరావు, ఏపీ న్యాయవాది పీఎస్ చందు బాధితుల తరపున హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు సుమారు 30 నిమిషాలపాటు వాదనలు వినిపించారు. విచారణలో భాగంగా పూర్తి వివరాలను జడ్జికి సవిరంగా విశదీకరించినట్టు న్యాయవాదులు, అసోసియేషన్ నాయకులు తెలిపారు. కర్ణాటకలోని ఆస్తులు అమ్మకం కోసం గతంలో వేసిన పిటిషన్ గురించి నాగభూషణరావు పరిష్కారం కోరగా న్యాయమూర్తి ఈ విషయంపై విచారించేందుకు శుక్రవారం నాటికి వాయిదా వేసినట్లు చంద్రశేఖరరావు తెలిపారు. వీరితో పాటు కర్ణాటక అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గురుమూర్తి పాల్గొన్నారు.

పచ్చ రాతలపై మండిపాటు



ఏలూరులో విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు వీఆర్ ఎలీజా, కొఠారు అబ్బయ్యచౌదరి, పుప్పాల వాసుబాబు, దూలం నాగేశ్వరరావు, పార్టీ నేత జయమంగళ వెంకటరమణ

- చంద్రబాబువి నీచ రాజకీయాలు
- 'ఈనాడు'వి అసత్య కథనాలు
- రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకు కుట్రలు
- ధ్వజమెత్తిన వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలు

ఏలూరు టౌన్: గన్నవరంలో టీడీపీ నాయకుడు పట్టాభితో నీచ రాజకీయాలు చేయించి చంద్రబాబు కుట్రలకు తెరలేపుతున్నారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని దూషించే నైతిక హక్కు చంద్రబాబుకు లేదని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఈనాడు అసత్య కథనాన్ని ప్రచురించడం సరికాదని ధ్వజమెత్తారు. ఏలూరులోని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యేలు వీఆర్ ఎలీజా (చింతలపూడి), కొఠారు అబ్బయ్యచౌదరి (దెందులూరు), పుప్పాల వాసుబాబు (ఉంగుటూరు), దూలం నాగేశ్వరరావు (కైకలూరు), మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అభ్యర్థి జయమంగళ రమణ విలేకరులతో మాట్లాడారు.

ఓర్వలేక కుతంత్రాలు

40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు రాష్ట్రానికి శనిలా దాపురించారు. సీఎం జగన్ మంచి చేస్తుంటే ప్రజలకు ఏమార్చటానికి కుతంత్రాలు చేస్తున్నారు. గన్నవరంలో గొడవలు సృష్టించి చంద్రబాబు డైవర్షన్ పాలసీ అమలు చేస్తున్నారు. సీఎం జగన్ సామాజిక న్యాయం పాటిస్తూ 14 ఎమ్మెల్సీ స్థానాలను బీసీ, ఎస్సీ, ఎస్టీలకు కేటాయిస్తే చంద్రబాబు ఓర్వలేకపోతున్నారు. అంబేడ్కర్ ఆశయ సాధనలో భాగంగా ముఖ్యమంత్రి సామాజిక న్యాయం చేస్తుంటే కడుపుమండుతుందా బాబూ. మీ దుష్ట చతుష్టం కుట్రలు, కుతంత్రాలను ప్రజలు గమనిస్తున్నారు. రాబోయే కాలంలో గట్టిగా బుద్ధి చెబుతారు.

–వీఆర్ ఎలీజా, ఎమ్మెల్యే, చింతలపూడి

సంక్షేమ పాలన కనిపించదా..

చంద్రబాబు, లోకేష్ తప్పుడు ప్రచారాలు చేస్తూ అనైతిక రాజకీయాలు చేయడం దారుణం. లోకేష్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి. డీఎస్పీ స్థాయి అధికారిని ఏకవచనంతో సంబోధించిన చంద్రబాబుది నీచ సంస్కృతి. రాష్ట్రంలో సంక్షేమ పాలన ఎల్లో మీడియాకు కనిపించడం లేదు. సీఎం జగన్ ప్రజలకిచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు. లోకేష్‌కు పాదయాత్రలో టీడీపీ అధికారంలోకి వస్తే ప్రజలకు ఏం చేస్తుందో చెప్పే దమ్ములేదు. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో దేశంలోనే ఏపీ నెంబర్ 1గా నిలిచింది. రాష్ట్రంలో 1.45 లక్షల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమల ఏర్పాటుకు స్టేట్ ఇన్వెస్టిమెంట్ బోర్డు ఆమోదం తెలిపిన విషయం ప్రతిపక్షాలకు కనిపించడం లేదు.

– కొఠారు అబ్బయ్య చౌదరి, ఎమ్మెల్యే, దెందులూరు

బాబు చేసిందేమీ లేదు

చంద్రబాబు గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి చేసిందేమీ లేదు. 14 ఏళ్లు సీఎంగా చేసినా ప్రజలకు ఒరిగిందేమీ లేదు. ఇప్పుడు విమర్శలకు, కుట్రలకు పరిమితం కావడం దారుణం. గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించేలా సీఎం జగన్ సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. ఎన్నికల మేనిఫెస్టోలోని 90 శాతం హామీలను అమలు చేశారు. మిగిలిన వాటిని అమలు చేసేందుకు కృషి చేస్తున్నారు. అవినీతికి తావులేకుండా పథకాలను అందిస్తున్నారు. కొల్లేరు భూములను రీసర్వే చేయించి, పేదలకు న్యాయం చేస్తానన్నారు. పెద్దింట్లమ్మ గుడి వద్ద వారధి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. మాట ఇస్తే నిలబెట్టుకోవాలనే విషయం చంద్రబాబు తెలుసుకోవాలి.

– దూలం నాగేశ్వరరావు, ఎమ్మెల్యే, కైకలూరు

నీదీ అనే ఒక్క పథకం ఉందా..

2019కి ముందు.. ప్రస్తుతం రాష్ట్రంలో ఏం జరిగిందో స్పష్టంగా కనిపిస్తుంది. ఎన్నికల మేనిఫెస్టోలను ప్రజలకు చూపించి ఏం చేశారో చెప్పే ధైర్యం చంద్రబాబుకు లేదు. బాబు హయాంలో బడులు మూసివేస్తే జగనన్న హయాంలో పాఠశాలలు కార్పొరేట్ స్థాయికి చేరాయి. అసలు నాది అని చెప్పుకునే ఒక్క పథకం పేరు చంద్రబాబు చెప్పగలరా. లోకేష్ పాదయాత్రకు సీఎం జగన్ పాదయాత్రకు చాలా తేడా ఉంది. టీడీపీ నాయకుడు పట్టాభిని కొట్టారంటూ ఈనాడు పత్రిక అసత్య ప్రచారం చేయటం సరికాదు. విలువలతో పనిచేసే పరిస్థితి నుంచి ఇలా దిగజారటం ఎందుకో అర్థం కావడం లేదు.

– పుప్పాల వాసుబాబు, ఎమ్మెల్యే, ఉంగుటూరు

మోసకారి చంద్రబాబు

సుదీర్ఘకాలం టీడీపీలో కొనసాగాను. 2009లో టీడీపీ జెండా ఎగురవేసేలా చేశాను. అయినా తన కులం వారితో చంద్రబాబు నన్ను మోసం చేశారు. 2014లో నామినేషన్ వేసిన అనంతరం నన్ను బరిలో లేకుండా తప్పుకోవాలనీ, మొదటి ఎమ్మెల్సీ నీకే ఇస్తానని నమ్మించి మోసం చేశారు. బీసీలను మోసం చేసిన నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబు మాత్రమే. అయితే సీఎం జగన్ వడ్డీల కులం నుంచి నాకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు న్యాయం జరిగేది వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే. కొల్లేరు సమస్యలను సైతం పరిష్కరించేందుకు సీఎం సిద్ధంగా ఉన్నారు.

– జయమంగళ వెంకట రమణ, మాజీ ఎమ్మెల్యే

జనాగ్రహం

భగ్గుమన్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



తణుకు నరేంద్ర సెంటర్‌లో ఈనాడు ప్రతులను దహనం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద..



తాడేపల్లిగూడెంలో నిరసన

తణుకు అర్బన్/పాలకొల్లు అర్బన్: టీడీపీ నేత పట్టాభిని పోలీసులు కొట్టారంటూ ఈనాడు పత్రిక తప్పుడు కథనం ప్రచురించడంపై జిల్లావ్యాప్తంగా వైఎస్సార్ సీపీ శ్రేణులు భగ్గుమన్నాయి. ఈనాడు అధినేత రామోజీరావు పాత చిత్రాలను కొత్తవిగా చూపించే ప్రయత్నంలో జర్నలిజం విలువలను దిగజార్చారని మండిపడ్డారు. తప్పుడు రాతలకు నిరసనగా గురువారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఈనాడు పత్రికలను దహనం చేశారు. తణుకు నరేంద్ర సెంటర్‌లో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, వేల్పూరులో పార్టీ నేత పోలేపల్లి వెంకట ప్రసాద్, ఇరగవరంలో సర్పంచ్ కంకిపాటి శ్రీనివాస్, పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కార్యకర్తలు నిరసన తెలిపారు. పాలకొల్లులోని వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద ఎస్సీ కమిషన్ సభ్యుడు చెల్లెం ఆనందప్రకాష్, ఆచంటలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈనాడు పత్రికలను దహనం చేశారు. తాడేపల్లిగూడెంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గుండుబోగుల నాగు, కొయ్యలగూడెంలో మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు

ఎన్నికల పరిశీలకుడు సురేష్‌కుమార్

ఏలూరు(మెట్రో): ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో స్థానిక సంస్థల నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పక్కా ఏర్పాట్లు చేసినట్టు ఎన్నికల పరిశీలకుడు, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేష్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన జిల్లాలో పర్యటించి ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జేసీ పి.అరుణ్‌బాబుతో కలిసి ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆయనతో ఏర్పాట్లపై చర్చించారు. మొత్తంగా 856 మంది ఎంపీటీసీలు, 48 మంది జెడ్పీటీసీలు, 180 మంది కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, 21 మంది ఎక్స్ అఫీషియో సభ్యులతో కలిసి 1,105 మంది ఓటర్లు ఉన్నారని, 5 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశామని కలెక్టర్ వివరించారు. అనంతరం ఎన్నికల పరిశీలకుడు సురేష్‌కుమార్ మాట్లాడుతూ పశ్చిమగోదావరిలో ప్రశాంతంగా ఎన్నికలు జరగడం ఆనవాయితీ అని, ఈ మేరకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. పోలింగ్, కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ ఇస్తామన్నారు. శుక్రవారం నామినేషన్ల పరిశీలన ఉంటుందని, 27 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉందన్నారు. వచ్చే నెల 13న పోలింగ్, 16న కౌంటింగ్ ఉంటుందన్నారు.



ఏలూరు జిల్లా కలెక్టర్‌తో చర్చిస్తున్న పరిశీలకుడు

15 నామినేషన్‌లు దాఖలు

ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి గురువారం తొమ్మిది నామినేషన్‌లు దాఖలయ్యాయని జేసీ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.అరుణ్‌బాబు తెలిపారు. మొత్తంగా 8 మంది అభ్యర్థులు 15 నామినేషన్లను దాఖలు చేశారన్నారు. వైఎస్సార్ సీపీ నుంచి వంకా రవీంద్రనాథ్ (తణుకు) 3 సెట్లు, జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్ 3 సెట్లు, వంకా రాజకుమారి 1 సెట్, టీడీపీ నుంచి వీరవల్లి చంద్రశేఖర్ 2 సెట్లు, స్వతంత్ర అభ్యర్థులు నల్లి రాజేష్ 3 సెట్లు, పసల వెంకటాచలం 1 సెట్, గోరింక దాసు 1 సెట్, దేవరపల్లి ఆదాం 1 సెట్ దాఖలు చేశారన్నారు. నామినేషన్ల ప్రక్రియను ఎన్నికల పరిశీలకుడు సురేష్‌కుమార్ పరిశీలించారు.

పోక్సో కేసులో జీవిత ఖైదు

ఏలూరు (టూటౌన్): పోక్సో కేసులో నేరం రుజువు కావడంతో జిల్లా స్పీడ్ ట్రైల్ చిల్డ్రన్ సెక్సువల్ అఫ్సెయాక్ట్ కోర్టు న్యాయమూర్తి ఎస్.ఉమాసునంద ముద్దాయి సువ్వా రాజరత్నం(30) (ఏలూరు)కు జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.5 వేలు జరిమానా విధిస్తూ గురువారం తీర్పు వెలువరించారు. అలాగే బాధితురాలికి రూ.3 లక్షలు నష్టపరిహారం అందించాల్సిందిగా న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చింది. దిశ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గతేడాది మార్చిలో స్థానిక 12 పంపుల సెంటర్ ప్రాంతంలో 8 ఏళ్ల బాలికను ఇంట్లోకి తీసుకువెళ్లి రాజరత్నం లైంగిక దాడికి పాల్పడ్డాడు. కేసు విచారణలో భాగంగా నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి ఉమాసునంద తుది తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించని పక్షంలో 6 నెలల సాధారణ జైలు శిక్షను విధించారు. ప్రాసిక్యూషన్ తరపున పీపీ తేతలి శశిధర్‌రెడ్డి వాదనలు వినిపించారు. దిశ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.ఇంద్ర శ్రీనివాసరావు, కోర్టు హెడ్ కానిస్టేబుల్ రమణ, కోర్టు కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ దర్యాప్తునకు సహకరించారు.

ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): రాష్ట్రంలోని నిరుద్యోగులకు సువర్ణావకాశం లభించిందని ఏలూరు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఈ.తమ్మాజీరావు ఓ ప్రకటనలో తెలిపారు. తిరుపతిలోని శ్రీ సిటీలో ఎన్ఎస్ ఇన్‌స్ట్రుమెంట్స్ సంస్థలో ట్రైనీ ఉద్యోగాలు ఉన్నాయని, డిప్లొమా, డిగ్రీ విద్యార్హతలు కలిగి 26 ఏళ్లలోపు అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. ఉద్యోగం పొందిన వారికి భోజనం, 3 నెలల పాటు వసతి సౌకర్యం ఉచితంగా కల్పిస్తారని, నెలకు రూ.13 వేలు జీతం చెల్లిస్తారని తెలిపారు. మరిన్ని వివరాలకు సునీల్‌ను 9154449677 నంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

ఉత్సాహంగా ఉల్కాన్‌జీ

తాడేపల్లిగూడెం: తాడేపల్లిగూడెంలోని ఏపీ నిట్‌లో ఉల్కాన్‌జీ ఉత్సవాలు అట్టహాసంగా జరుగుతున్నాయి. ప్రాజెక్టులు, ఫన్నీగేమ్స్, త్రీడీ చిత్రాలు, లేజర్ టగ్ వంటివి ఆకట్టుకున్నాయి. దేశం గర్వించేలా నూతన ఆవిష్కరణలు, పరిశోధనలు చేపట్టాలని నిట్ ఇన్‌చార్జి డైరెక్టర్ ప్రమోద్‌పడోలే విద్యార్థులకు సూచించారు. నిట్ ప్రాంగణంలో సతీష్‌ధావన్ స్పేస్ సెంటర్‌కి చెందిన మొబైల్ వాహనాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. కొత్త ఆలోచనలు విజయానికి దిక్సూచి వంటివన్నారు. ఇన్‌చార్జి రిజిస్ట్రార్ దినేష్ పి.శంకరరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విభిన్న ప్రాజెక్టులు, సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు. రాకెట్ల పనితీరుపై వివరించారు. డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ జీబీ వీరేష్‌కుమార్, అసోసియేట్ డీన్ తలారి రేష్మా, ఆచార్యులు వి.సందీప్, టి.రమేష్, హైమావతి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



క్లుప్తంగా

చేబ్రోలులో పోస్టాఫీసు దగ్ధం



పరిశీలిస్తున్న తహసీల్దార్ వెంకటరమణ

ఉంగుటూరు: చేబ్రోలు పోస్టాఫీసులో గురువారం అగ్ని ప్రమాదం సంభవించి కార్యాలయంలో రికార్డులు, సామగ్రి దగ్ధమయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. రోజులానే గురువారం ఉదయం పోస్టాఫీసు తలుపులు తీసేసరికి అప్పటికే కాలిన వాసన రావడాన్ని గుర్తించిన సిబ్బంది అప్రమత్తం అయ్యేలోపే ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాదంపై అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. స్థానికుల సాయంతో సిబ్బంది మంటలు వ్యాపించకుండా అదుపు చేశారు. అప్పటికే కార్యాలయంలో ఫర్నిచర్, రికార్డులు, మూడు కంప్యూటర్లు బూడిదయ్యాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం సంభవించి ఉండవచ్చని, ప్రమాదంలో రూ.2 లక్షల ఆస్తినష్టం జరిగిందని ఫైర్ ఆఫీసర్ నాగరాజు చెప్పారు. తహసీల్దార్ వెంకటరమణ ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

ఇంటర్ ప్రయోగ పరీక్షకు 2,077 మంది హాజరు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా బుధవారం బ్రిడ్జికోర్సు ఒకేషనల్ విద్యార్థులకు జరిగిన ప్రయోగ పరీక్షల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 18 కేంద్రాల్లో జరిగిన పరీక్షకు మొత్తం 1,030 మంది హాజరయ్యారు. పరీక్షకు 1,202 మంది హాజరు కావాల్సి ఉండగా 172 మంది గైర్హాజరయ్యారని ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి కె.చంద్రశేఖరబాబు చెప్పారు.

రైతుల సేవలో అగ్రి ల్యాబ్

విత్తనం మంచిదైతే పంట దిగుబడి బాగుంది రైతులకు వ్యవసాయం లాభసాటిగా ఉంటుంది. అదే నాసిరకమైన విత్తనమైతే దిగుబడులు తగ్గి రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోవాల్సిందే. నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువుల వల్ల రైతులు మోసపోకుండా ఉండేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికొక వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను నెలకొల్పింది. దీనిలో భాగంగా నూజివీడులో ఏడాదిన్నర క్రితం రూ.80 లక్షలతో ఏర్పాటు చేసిన ల్యాబ్.. రికార్డు స్థాయిలో శాంపిళ్లను ఉచితంగా పరీక్షించడమే కాక తక్కువ వ్యవధిలోనే ఫలితాలను అందజేస్తూ రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలవడమే కాక నకిలీల ఆటకట్టిస్తోంది.



నూజివీడులోని అగ్రీ టెస్టింగ్ ల్యాబ్

- సత్ఫలితాలనిస్తోన్న నూజివీడు అగ్రి టెస్టింగ్ ల్యాబ్
- రికార్డు స్థాయిలో పరీక్షలతో రాష్ట్రంలోనే అగ్రస్థానం
- ఏడాదిలో 959 విత్తన, 102 ఎరువుల శాంపిళ్ల పరీక్ష

నూజివీడు: దిగుబడి బాగా వచ్చి రైతులకు లాభం చేకూరాలంటే విత్తనాలతో పాటు ఎరువులు, పురుగు మందులు నాణ్యమైనవి అయితేనే సాధ్యం. అయితే ఎంత పెట్టుబడులు పెట్టినా సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ఆశించిన స్థాయిలో పంటల దిగుబడులు పెరగడం లేదు. అయితే కొందరు వ్యాపారాలు కాసుల కక్కుర్తితో రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అంటగట్టి నిలువునా ముంచుతున్నారు. అసలు తాము కొనుగోలు చేసే విత్తనాలు, ఎరువులు నాణ్యమైనవేనా అనే అనుమానం కలిగినా అప్పటికప్పుడు నిర్ధారించుకోవడానికి మార్గం లేదు. ఇలాంటి మోసాలకు అడ్డుకట్ట వేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం మహోన్నత ఆశయంతో రైతులకు ఎంతో ప్రయోజనం కలిగించేందుకు ఈ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను అందుబాటులోకి తెచ్చింది.

నాసిరకం అని తేలితే చర్యలు

రైతులు ఏ పంట తాలూకా విత్తనాలను తీసుకువస్తే వాటి నాణ్యత, మొలక శాతాన్ని పరీక్షించి రెండు, మూడు రోజుల్లో ఫలితాలను వారికి తెలియజేస్తారు. ల్యాబ్ వద్దకు రైతులు విత్తనాల శాంపిళ్లను తీసుకురాకపోయినా గ్రామంలోని రైతుభరోసా కేంద్రాల్లో సిబ్బందికి అందజేసినా ల్యాబ్‌కు చేరతాయి. ఎరువులు నాణ్యమైనవా, కాదా అనే విషయాన్ని కూడా తెలుపుతారు. రైతులు తెచ్చే శాంపిళ్లకు ఇందులో ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారు. విత్తనాలకు సంబంధించి విత్తనాల భౌతికస్వచ్ఛత, తేమశాతం, మొలకశాతం తదితర పరీక్షలు నిర్వహిస్తారు. ఎరువులకు సంబంధించి నత్రజని, భాస్వరం, పొటాష్, కాంప్లెక్స్, జింక్, బోరాన్, మెగ్నీషియం, ఐరన్ తదితర పరీక్షలు చేస్తారు. రైతులు కొనుగోలు చేసిన ఎరువులు, విత్తనాలు, పురుగుమందులను ఈ ప్రయోగశాలల్లో పరీక్ష చేయించుకోవచ్చు. నమూనాల్లో నాణ్యతా ప్రమాణాలు లోపిస్తే వ్యవసాయాధికారి సరుకు విక్రయించిన డీలర్ వద్ద నమూనాలు సేకరించి జిల్లా స్థాయి ల్యాబ్‌కు పంపించి నాసిరకమైనవని తేలితే చర్యలు తీసుకుంటారు.



ల్యాబ్‌లో మొక్కజొన్న మొలకశాతం, విత్తన నాణ్యతపై పరీక్షలు చేస్తున్న ల్యాబ్ అధికారులు

959 శాంపిల్స్ పరీక్ష

ల్యాబ్ ప్రారంభించిన ఏడాదిన్నర కాలంలో విత్తనాలకు సంబంధించి కంపెనీల నుంచి వచ్చిన 959 శాంపిళ్లను, అలాగే ఎరువులకు సంబంధించి 102 శాంపిళ్లను ఇప్పటివరకు పరీక్షించి ఫలితాలను పంపారు. ధాన్యం, వేరుశనగ, మొక్కజొన్న, మినుము, పెసర, కంది, టమోట, బెండ, జొన్నలు, సజ్జలు, ముల్లంగి, మిర్చి, జీలుగ తదితర విత్తనాలను పరీక్షించారు. ఎరువులకు సంబంధించి సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, యూరియా, కాంప్లెక్స్ ఎరువులకు సంబంధించి నాణ్యతా ప్రమాణాలను పరీక్షించారు. రైతులు కూడా తాము కొనుగోలు చేసి ఎరువుల, విత్తనాల శాంపిళ్లను తీసుకువచ్చి నాణ్యత పరీక్షలు ఉచితంగా చేయించుకోవచ్చు. 2022 సంవత్సరంలో నూజివీడు ల్యాబ్ అత్యధికంగా పరీక్షించి రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 70 ల్యాబ్‌లలో మొదటి స్థానంలో నిలిచింది.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి



రైతులు తాము సాగుచేస్తున్న పంటకు సంబంధించిన విత్తనాలు నకిలీవా, మొలకశాతం ఎలా ఉందనే వివరాలను ఈ ల్యాబ్‌లో పరీక్ష చేయించుకుని తెలుసుకోవచ్చు. లాగే ఎరువులు, పురుగుమందుల నాణ్యతపై పరీక్షలు చేయించుకోవచ్చు. ఈ ల్యాబ్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

– విద్యాసాగర్, ఏడీఏ, నూజివీడు

ఉచితంగా పరీక్షలు



రైతులు ఇచ్చిన శాంపిళ్లను ఉచితంగా పరీక్షించి ఫలితాన్ని తెలుపుతాం. రైతులు నకిలీ విత్తనాల బారిన పడి మోసపోకుండా ఉండేందుకు అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ఎంతో దోహదపడుతుంది. విత్తనాన్ని నాటకముందే నాసిరకమన్న విషయం తెలియడం వల్ల రైతులు నష్టపోకుండా ఉంటారు.

– కే మాధవీ ప్రియానంద, ఏవో, అగ్రీ టెస్టింగ్ ల్యాబ్, నూజివీడు

బాలిక వివాహాన్ని అడ్డుకున్న పోలీసులు



బాల్య వివాహం చేయబోయిన ఇరు కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇస్తున్న పోలీసులు, ఐసీడీఎస్ సిబ్బంది

ద్వారకాతిరుమల: బాలికకు వివాహం జరగనుందనే సమాచారంతో సచివాలయ మహిళా పోలీసు స్పందించడంతో అధికారులు వివాహాన్ని అడ్డుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. కృష్ణా జిల్లా గుడివాడలోని ధనియాలపేటకు చెందిన ఓ బాలికకు, బాపట్ల జిల్లా రేపల్లె మండలానికి చెందిన వ్యక్తితో గురువారం రాత్రి ద్వారకాతిరుమలలో వివాహం జరగనుందని చైల్డ్‌లైన్ సిబ్బంది స్థానిక సచివాలయం-2 మహిళా పోలీస్ పి.లక్ష్మీసుజనకు సమాచారం అందించారు. దీంతో గురువారం ఉదయం ఆమె క్షేత్రంలోని అన్ని లాడ్జిలను తనిఖీ చేస్తుండగా, ఒక ప్రైవేటు లాడ్జిలో వారిని గుర్తించి సమాచారాన్ని ఎస్సై టి.సుధీర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మేరి, చైల్డ్‌లైన్, వీఆర్వో మహాలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలకు అందించింది. బాలిక, యువకుడితో పాటు, ఇరు కుటుంబ సభ్యులను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కౌన్సెలింగ్ ఇచ్చారు. బాల్య వివాహం చేసుకోవడం వల్ల కలిగే అనర్థాలను వారికి వివరించారు. వివాహ వయస్సు వచ్చే వరకు బాలికకు పెళ్లి ప్రయత్నాలు చేయమంటూ హామీ పత్రాన్ని రాయించారు.

బైక్ ఢీకొని వృద్ధుడి మృతి

జంగారెడ్డిగూడెం: బైక్ ఢీకొనడంతో ఓ వృద్ధుడు మృతి చెందాడు. జొన్నవారిగూడెంకు చెందిన గంజి జాన్‌రావు (83) బుధవారం సాయంత్రం కిరాణా షాపునకు వెళ్లేందుకు తాడువాయి బైపాస్ రోడ్డుకు వచ్చాడు. అదే సమయంలో వేగవరం నుంచి తాడువాయి వెళుతున్న బైక్ వృద్ధుడిని ఢీకొంది. తీవ్రంగా గాయపడిన వృద్ధుడిని జంగారెడ్డిగూడెం ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ గురువారం జాన్‌రావు మృతి చెందాడు.

సాక్షి క్లాసిఫైడ్స్

Services

■ We Release your pledged gold బంగారం బ్యాంకుల్లో ప్రైవేట్ సంస్థల్లో తనఖాలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువుతో, తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 [R-5668]

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 99 12 72 1888 [B-1197745]

■ బంగారం బ్యాంకులలో కొనబడును. ముతూట్ మనపురం ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో ఈ రోజు రేట్ ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 88024 89999 [B-6047]

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-786685]

ఆయుర్వేదం

■ బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యం లేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర: 9603055647, 7995392747 [G-11]

BUSINESS OFFER

■ HEALTHEEK కంపెనీవారు ఫార్మాసూత్ర, అగ్రి, హోమ్‌కేర్ ప్రొడక్ట్స్ ఏరియావైజ్ స్టాకిస్టు కావలెను. మరియు ఏరియా మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 7036980433 [G-781847]

■ ప్రముఖ కంపెనీలో పని చేయుటకు మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగిన వారు Agents గా కావలెను. ఫోన్ : 9034974058 [H-792938]

■ పెట్టుబడి మీరే పెట్టుకొని ఇంట్లో ఉంటూ కొవ్వొత్తులు, ఫ్లోర్ తుడిచే మాప్స్, పెన్సిల్స్, పేపర్ ప్లేట్స్ తయారు చేసి మాకు ఇవ్వండి వీక్లి పేమెంట్, ఫోన్ : 9491996566. [H-793571]

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Wanted

■ ఏలూరులో శ్రీసర్వోదయ ఏజెన్సీ ఫర్నిచర్ షాప నందు పనిచేయుటకు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం మరియు ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర॥98483 55649. [P-41]

■ ప.గో.జిల్లా, తణుకు క్లాత్ షోరూంలో శారీస్ సెక్షన్ నందు అనుభవజ్ఞులైన సేల్స్‌మెన్స్, ఫ్లోర్ సూపర్‌వైజర్స్, షాపు మేనేజర్ వెంటనే కావలెను. సంప్ర॥ 98855 91188, 90525 81869. [P-2705]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-781838]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారాని ₹3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520 [M-1190579]

■ హైదరాబాద్‌లోని ఓల్డేజ్ హోం కొరకు రెసి॥ లేడీ కేర్‌టేకర్స్, రెసి॥ వంటవారు (వ. 35-40) & ఆయాలు కావలెను. మంచి జీతం, ఫ్రీ వసతి+భోజనం. ఫోన్ : 9700006699, 7981467036 [H-793518]

■ VIP's ఇంట్లో పేషెంట్ని చూసుకోడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్ నర్సులు, వంటవారు, Rmp Dr. Q-5th-డిగ్రీ, 10-30 వేలు జీతం, భో+రూం ఫ్రీ, Hyd. ఫోన్ : 7995365999 [HA-1031]

■ ఏలూరులోని మోర్ సూపర్ మార్కెట్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. శాలరీ : 11000/- 8H, EPF+ ESI కలవు. 9885295999, 9581952222 [G-395]

■ లేపాక్షి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి+ భోజనం. జీతం: 20K ఏజెంట్ కమీషన్ 5K. ఫోన్ : 9640300074 [HA-1019]

■ భీమవరం, పెదమిరం దగ్గర సెక్యూరిటీ గార్డ్స్ 25 మంది కావలెను. జీతం : 10,200/- PF & ESI వీక్లీ హాఫ్. 8 గం॥ డ్యూటీ, సంప్రదించండి ✆ 95509 89842 [B-1226298]

■ భీమవరం ప్రముఖ హోటల్‌లో టిఫిన్స్, బిర్యానీ, చైనీస్, తందూరి, నార్త్ ఇండియన్, సౌత్ ఇండియన్ మాస్టార్లు జీతం:30,000 ఆపైన రిసెప్షనిస్టులు, బాయ్స్, సప్లయర్స్, జీ: 15,000 ఆపైన అనుభవాన్ని బట్టి. సంప్ర: 8886626276, 08816-222349 [P-696]

సినిమా వార్తల కోసం లాగ్‌ఆన్ అవ్వండి www.sakshi.com



గుణాత్మక విద్యాబోధనపై దృష్టి సారించండి

- టెన్త్ ఉత్తీర్ణతా శాతం పెంచే దిశగా 40 రోజుల పాటు కార్యాచరణ
- పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేష్‌కుమార్
- కలెక్టరేట్‌లో విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేష్‌కుమార్

ఏలూరు (మెట్రో): విద్యార్థులకు గుణాత్మక విద్య అందించడంపై విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పాఠశాల విద్యాశాఖ కమిషనరు ఎస్.సురేష్‌కుమార్ అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లో గురువారం సాయంత్రం నాడు-నేడు, విద్యా సంబంధిత విషయాలపై జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ పి.అరుణ్ బాబులతో కలిసి ఎంఈవోలు, ఏపీఎంలతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను అందించే దిశగా కృషి చేయాలన్నారు. ప్రస్తుత పోటీకి తట్టుకొనేలా విద్యార్థులకు విద్యనందించేందుకు నాణ్యమైన విద్యాబోధన అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గుణాత్మకమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ విప్లవాత్మక ప్రధాన కార్యక్రమాలైన మన బడి, నాడు-నేడు, అమ్మఒడి, పాఠ్యాంశ సంస్కరణలు ఎంతోగానో దోహదపడతాయన్నారు. పాఠశాల విద్యను మెరుగుపర్చేందుకు పాఠశాలల్లో మౌలిక వసతులను కూడా అభివృద్ధి పరిచామన్నారు.

పదిలో ఉత్తీర్ణత శాతం పెంపును సవాల్‌గా తీసుకోవాలి

జిల్లాలో గత ఏడాది పదో తరగతి ఉత్తీర్ణతలో నమోదైన 53 శాతాన్ని పెంచే దిశగా కార్యాచరణ అమలు చేయాలన్నారు. ఇది కూడా సక్రమ మార్గంలో మెరుగైన ఫలితాలు సాధించేలా ఉండాలన్నారు. పదో తరగతి పరీక్షలకు మరో 40 రోజులు సమయం ఉన్న దృష్ట్యా అందుకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు మార్చి మొదటి వారంలో మోడల్ టెస్ట్ నిర్వహించాలన్నారు. జిల్లాలో 25 వేల మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరు కానున్నారని వారిలో చదువులో వెనుకబడిన వారిని గుర్తించాలన్నారు. ఆయా విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు. పదో తరగతి విద్యార్థుల్లో వెనుకబడి ఉన్న వారికి రెండు మారులు గతంలోని ప్రశ్నాపత్రాలను అందజేయడంతోపాటు వాటి టెక్స్ట్‌బుక్‌లను కూడా ఇచ్చి రాయించాలని, మూడోసారి కేవలం ప్రశ్నాపత్రాలను ఇచ్చి జవాబులు రాసే దిశగా వారిని ప్రోత్సహించాలన్నారు. తద్వారా మెరుగైన ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో పదో తరగతి విద్యార్థుల కోసం విజయకేతనం పుస్తకాన్ని తీసుకురావడం అభినందనీయమన్నారు. అయితే ఇది పూర్తిగా వినియోగించి చక్కటి ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి ఎస్వీ రవిసాగర్, పంచాయతీరాజ్ ఎస్‌ఈ చంద్రభాస్కరరెడ్డి, పలు మండలాల ఎంఈవోలు, ఏపీఎంలు పాల్గొన్నారు.

గడపగడపకు సంక్షేమం



కైకలూరు (కలిదిండి): కలిదిండి మండలం గోపాలపురంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మహిళలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు

అవినీతి ఆరోపణలపై తిమ్మాపురం వీఆర్వో బదిలీ

ద్వారకాతిరుమల: అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న తిమ్మాపురం వీఆర్వో ఎ.వీర్రాజును డిప్యూటేషన్‌పై ఉంగుటూరు మండలం తల్లాపురానికి బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ వి.ప్రసన్న వెంకటేష్ ఉత్తర్వులు జారీ చేశారు. వెంటనే ఆయనను రిలీవ్ చేయాలని ద్వారకాతిరుమల తహసీల్దార్‌ను ఆదేశించారు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని తిరుమలంపాలెం పంచాయతీ పావులూరివారిగూడెం చెందిన బంటుమిల్లి రామలక్ష్మి సంబంధిత వీఆర్వో వీర్రాజుపై గతంలో అవినీతి ఆరోపణలు చేస్తూ ఉన్నతాధికారులకు, అలాగే రాష్ట్ర ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. 2015 సంవత్సరంలో తిరుమలంపాలెంలో వీఆర్వోగా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో ఆయన కొందరు టీడీపీ నేతలతో కలసి, జన్మభూమి కమిటీ ద్వారా భూ వివాదాలు సృష్టించి, అవినీతికి పాల్పడ్డారని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. దీనిపై కొద్ది నెలల క్రితం విచారణ జరిపిన జంగారెడ్డిగూడెం ఆర్డీవో డాక్టర్ ఝాన్సీరాణి సంబంధిత నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. ఈ మేరకు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ వీఆర్వో వీర్రాజును తల్లాపురానికి డిప్యూటేషన్‌పై బదిలీ చేస్తూ ఈనెల 21న ఉత్తర్వులు జారీ చేశారు.

సొమ్ము ఇస్తేనే.. మృతదేహం అప్పగింత

ఏలూరు బోధనాసుపత్రి మార్చురీ సిబ్బంది దందా

ఏలూరు టౌన్: ఏలూరు ప్రభుత్వ బోధనాసుపత్రిలోని సిబ్బంది పనితీరుపై తీవ్ర అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా ఒక రైల్వే ప్రమాదం కేసుకు సంబంధించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని అప్పగించేందుకు బంధువులను డబ్బులు డిమాండ్ చేశారనే ఆరోపణలు వస్తున్నాయి. రూ.3,500 ఇస్తేనే మృతదేహాన్ని అప్పగిస్తామని.. లేకుంటే కుదరదని తెగేసి చెప్పటంతో మృతుని బంధువులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పక్క రాష్ట్రం నుంచి వచ్చాం కాస్త దయ చూపండని ప్రాధేయపడినా ససేమిరా అనటంతో చేసేది లేక సొమ్ములు కట్టి మరీ మృతదేహాన్ని తీసుకువెళ్లారు. వివరాల్లోకి వెళితే.. ఏలూరు జిల్లా భీమడోలు రైల్వే స్టేషన్ వద్ద ఈనెల 21న పట్టాలు దాటుతూ ఒక గుర్తు తెలియని వ్యక్తి రైలు ఢీకొని మృతిచెందాడు. మృతదేహాన్ని రైల్వే పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వ బోధనాసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడు తెలంగాణ రాష్ట్రం, సూర్యాపేటకు చెందినవాడిగా గుర్తించిన రైల్వే పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. దీంతో వారు గురువారం ఉదయం ఏలూరు చేరుకుని ప్రభుత్వ బోధనాసుపత్రి మార్చురీలోని మృతదేహాన్ని తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా అదే మండలం సీతారామపురానికి చెందిన సరం సత్యనారాయణగా గుర్తించారు. మూడు రోజుల క్రితం భీమడోలు రైల్వేస్టేషన్ వద్ద పట్టాలు దాటుతూ రైలు ఢీకొని మృతి చెందాడు. కుటుంబ కలహాల నేపథ్యంలో 7 నెలల క్రితం భీమడోలు చేరి సాధువుగా మారి భిక్షాటన చేస్తూ సత్యనారాయణ జీవిస్తున్నాడు. ప్రమాదంలో సత్యనారాయణ మృతి చెందగా, మృతదేహాన్ని తమ స్వస్థలానికి తీసుకువెళ్లేందుకు బంధువులు వాహనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. మృతదేహం ఇవ్వాలని కోరగా మార్చురీ సిబ్బంది రూ.3,500 డిమాండ్ చేశారు. అంత ఇచ్చుకోలేమనీ, ఒక వెయ్యి ఇస్తామని ప్రాధేయపడినా వినిపించుకోలేదు. దీంతో డబ్బులు కట్టి మృతదేహాన్ని తీసుకువెళ్లారు. పేదలని కూడా కనికరం లేకుండా దోచుకుంటున్నారని, ఇదేమని అడిగితే ఇబ్బందులకు గురిచేస్తున్నారని పలువురు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ఆస్పత్రి అధికారులు స్పందించి మార్చ్యురీ సిబ్బంది దందాను అరికట్టాలని పలువురు కోరుతున్నార.

పురపాలకసంఘ కార్యాలయము, నూజివీడు

ఆర్.ఓ.సి.నెం. 94/2023/ఎ1 తేది: 23-02-2023

బహిరంగ వేలము ప్రకటన

నూజివీడు పురపాలక సంఘము పరిధిలోని ఈ దిగువ తెలిపిన మార్కెట్లలో ది. 01-04-2023 తేదీ నుండి ది. 31-03-2024వ తేదీ వరకు రోజువారీ ఆశీలు వసూలు చేసుకునే గుత్తహక్కును ది. 01-03-2023 బుధవారం ఉదయం గం. 11.00ని.లకు పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో బహిరంగ వేలము నిర్వహించబడును. ఈ దిగువ తెలిపిన విధముగా ధరావత్తు చెల్లించి ది. 2023 సం.నకు చెందిన సాల్వెన్సీ సర్టిఫికెట్‌తో పాటలో పాల్గొనవచ్చును. సరైన పాటసొమ్ము రాని యెడల పాటను వాయిదా వేయుటకు, నిలుపుదల చేయుటకు కమీషనరు వారికి పూర్తి అధికారము కలదు. యితర వివరాలకు ఆఫీసు పనివేళల్లో ఎ1 గుమస్తాను సంప్రదించవలెను.

వ.నెం	మార్కెట్ల వివరములు	ధరావత్తు	సాల్వెన్సీ
1	కూరగాయల మార్కెట్టు	రూ. 1,00,000/-	రూ. 6,00,000/-
2	మాంసం మరియు చేపల మార్కెట్	రూ. 10,000/-	రూ. 55,000/-
3	కబేళాలు	రూ. 10,000/-	రూ. 55,000/-
4	బ్లాక్ నెం.01లో షాపు నెం 04,05,07,08, 09 & 10 బ్లాక్ నెం. 02లో షాపు నెం. 01,02,03,04,05, 07, 08,10,11,12,13,14,15,16,17,18,19, 20 & 22	రూ. 10,000/- (ఒక్కొక్క షాపుకు)	రూ. 1,00,000/- (ఒక్కొక్క షాపుకు)

సం/- కమీషనరు, నూజివీడు మున్సిపాలిటీ

కొడుకు చేతిలో తండ్రి హతం



వడ్లకుంట శ్రీను మృతదేహం

కుక్కునూరు: రోజూ తాగొచ్చి గొడవ పడుతున్న తండ్రిని కొడుకు కర్రతో కొట్టడంతో మృతి చెందాడు. అయితే గుట్టుచప్పుడు కాకుండా అంత్యక్రియలు చేసేందుకు ప్రయత్నించగా, సమాచారం అందుకున్న కుక్కునూరు సీఐ కేవీ సత్యనారాయణ ఘటనా స్థలానికి వెళ్లి కొడుకుపై హత్య కేసు నమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన వడ్లకుంట శ్రీను (52) రోజూ మద్యం తాగొచ్చి కుటుంబసభ్యులతో గొడవపడుతుండేవాడు. బుధవారం రాత్రి పూటుగా మద్యం తాగొచ్చిన శ్రీను తన భార్య, కోడలిపై గొడవకు దిగాడు. కోడలు ఈ విషయాన్ని భర్త వెంకటేశ్వర్లుకు ఫోన్ చేసి చెప్పింది. దీంతో ఇంటికి వచ్చిన వెంకటేశ్వర్లు ఎందుకు గొడవచేస్తున్నావని తండ్రిని అడగడంతో శ్రీను కొడుకుపై దాడికి దిగడంతో కోపోద్రిక్తుడైన వెంకటేశ్వర్లు తండ్రిని కర్రతో కొట్టడంతో మృతి చెందాడు. ఈ విషయాన్ని దాచిపెట్టిన కుటుంబసభ్యులు గుట్టుచప్పుడు కాకుండా గురువారం ఉదయం అంత్యక్రియలు చేసేందుకు ఏర్పాట్లు చేయగా విషయం తెలిసి ఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించగా తలపై గాయం ఉన్నట్టు గుర్తించామన్నారు. దీంతో కొడుకు వెంకటేశ్వర్లుపై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు సీఐ చెప్పారు.

3.79 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

ఏలూరు (మెట్రో): జిల్లాలో ఖరీఫ్ పంటకు సంబంధించి జిల్లాలో 3.84 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా కాగా, ఇప్పటివరకు 52,774 మంది రైతుల నుంచి 3.79 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం (సుమారు 99 శాతం) సేకరించినట్లు జాయింట్ కలెక్టర్ పి.అరుణ్ బాబు గురువారం చెప్పారు. ఇందుకుగాను రూ.774.21 కోట్లను రైతులకు చెల్లించాల్సి ఉండగా, ఈ నెల 22వ తేదీ వరకు రూ.636.68 కోట్లను నేరుగా వారి వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలకు జమ చేసినట్లు తెలిపారు. కాగా గురువారం ప్రభుత్వం రూ.131.01 కోట్లు మంజూరు చేసిందని, ఈ సొమ్మును 10,894 మంది రైతుల ఖాతాలకు నేరుగా జమ చేశామన్నారు. మిగిలిన సొమ్ము ప్రాధాన్యతా క్రమంలో రైతులకు చెల్లించనున్నట్లు వివరించారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

ప్రాంతీయ కార్యాలయం : రాజమండ్రి
రికవరీ సెక్షన్, 80-31-4, సాయి శ్రీ కాంప్లెక్స్,
జెఎన్ రోడ్డు, రాజమండ్రి ☎ 0883-2555609

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జ్ చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 27-03-2023న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: తేది. 27-03-2023, ఉ॥10.30 గం.లకు
ధరావత్తు మరియు బిడ్లు సమర్పించుటకు ఆఖరి తేది: 24-03-2023, సాయంత్రం 5.00 గం.ల లోపు

కెనరా బ్యాంక్, ఏలూరు బ్రాంచ్ (0660), ఫోన్: 08812-253570, 8331015648

1. ఋణగ్రహీత(లు): శ్రీ. పుట్టి నంద కుమార్, తండ్రి: పి. సుబ్బారావు, డి.నెం.6సి-10-6, మార్కండేయ గుడి దగ్గర, వదరస్ స్ట్రీట్, ఏలూరు-534001. బకాయి మొత్తం: ది. 17-02-2023 తేదీ నాటికి రూ.14,22,644.95 + తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:
ఏలూరు, పట్నూరు సబ్ డివిజన్, పట్నూరు గ్రామం, ఆర్.ఎస్.నెం.191/ఎ నందు మొత్తం ఎ. 1.79 సెంట్లలో శ్రీ. పుట్టి నంద కుమార్, తండ్రి: పి. సుబ్బారావు పేరున గల 400 చ॥గ॥ విస్తీర్ణం గల ఇంటి ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: తూముపాటి సౌలక్ష్మి (60.0 అ॥), దక్షిణం: రోడ్డు (60.0 అ॥), పడమర: సందూరి ఆచార్యులు (60.0 అ॥), ఉత్తరం: రోడ్డు (60.0 అ॥).
రిజర్వు ధర: రూ. 24,30,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 2,43,000/-

కెనరా బ్యాంక్, ముత్యాలపల్లి బ్రాంచ్ (3055), ఫోన్: 08814-246024, 8331015662

2. ఋణగ్రహీత(లు): M/s అంబికా టైల్స్ అండ్ శానిటరీ, C/o: శ్రీ బోడపాటి సాయినాథ్, 17/107/ఎ, సాలిపేట, గాంధీబొమ్మల సెంటర్, మొగల్తూరు, హౌసింగ్ బోర్డు, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534281 ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ బోడపాటి సాయినాథ్, తండ్రి: శ్రీరామమూర్తి, 54/3/28, హౌసింగ్ బోర్డు, LIG 72, పాలకొల్లు, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534281.
బకాయి మొత్తం: ది. 30-01-2023 తేదీ నాటికి రూ.11,65,173.62/- + తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఖర్చులు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు :
పశ్చిమ గోదావరి జిల్లా, మొగల్తూరు సబ్-రిజిస్ట్రీ, మొగల్తూరు గ్రామ పంచాయితీ, మొగల్తూరు గ్రామం, ఆర్.ఎస్.నెం. 757/14, డి.నెం. 19-16/2 కలిగిన 153 చ॥గ॥ ఖాళీ స్థలం నందు ఉన్న ఆస్బెస్టాస్ రూఫ్డ్ తాత్కాలిక షెడ్. హద్దులు: తూర్పు: కొత్తపల్లి వెంకట పద్మ యొక్క స్థలం మరియు రొయ్య, దక్షిణం: కడలి బాలకృష్ణ యొక్క స్థలం, పడమర: కడలి మహేశ్వరరావు యొక్క స్థలం, ఉత్తరం: 11 అ॥ వెడల్పు ఉమ్మడి దారి.
రిజర్వు ధర: రూ. 13,80,000/- | ధరావత్తు సొమ్ము: రూ.1,38,000/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్ మేనేజర్ గారిని లేదా కెనరా బ్యాంక్, రాజమండ్రి ప్రాంతీయ కార్యాలయం, అధీకృత అధికారి గారిని బ్యాంకు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 0883-2555609, 9900312906, 9948581624.

తేది: 17-02-2023, ప్రదేశం: ప్రాంతీయ కార్యాలయం, రాజమండ్రి — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్